తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట | జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్
శనివారం
16 ఆగస్టు 2025
పేజీలు : 10




# త్యాగధనుల ఆశయాలతో శ్రమిద్దాం

- ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- అభివృద్ధి సంక్షేమ పథకాలపై వివిధ స్టాల్స్ ఏర్పాటు
- ఉత్తమ సేవలందించిన అధికారులకు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేత

మిగతా లోపలి పేజీల్లో..


## ఉధృతంగా డిండి వాగు

**పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**




**అచ్చంపేట ఆగస్టు 15 (జనం సాక్షి) :** మండల పరిధిలోని మన్నె వారి పల్లి గ్రామం దగ్గర ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును ఈరోజు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పరిశీలించారు. వారి వెంట డీఎస్పీ, సిఐ, తహసిల్దార్, ఎస్సై అధికా రులతో కలిసి మన్నె వారి పల్లి వాగును పరిశీలించారు. మన్నె వారి పల్లి గ్రామం నుండి చందంపేటకు వెళ్లే రహదారి పూర్తిగా వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. ఈ యొక్క వాగుపైన హై లెవెల్ బ్రిడ్జిని ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి, రోడ్డు భవనాల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి హైలెవోల్ బిజీ నిర్మాణం ఏర్పాటు చేయుట కొరకు కృషి చేస్తానని భారీ వర్షాలు కురుస్తున్న వేళ ప్రజలకు ఇబ్బందులు కాకుండా అధికారులు ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉంటూ సహాయ చర్యలు చేపట్టాలని ఈ కార్యక్రమ ంలో స్థానిక నాయకులు అధికారులు రెవెన్యూ. పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు కూలిన ఇండ్లు



**రేవల్లి, ఆగస్టు 15 (జనంసాక్షి) :** రేవల్లి మండలంలోని నాగపూర్ గ్రామం లో ఇటీవల భారీ వర్షాలకు రెండు ఇండ్లు నేలకూలాయి. గ్రామానికి చెందిన నడిమి ంటి వెంకటమ్మ భర్త రెడీమేడ్ కన్నయ్య, చిట్టి రాజుల నరసింహ ఇల్లు ఇటీవల కురిసిన వర్షాలకు మట్టి మిద్దెలు కూలిపోయాయి.



## ఘనంగా అమర వీర్ జవాన్ జ్యోతి స్మారక స్తూపం ఆవిష్కరణ

**- పాల్గొన్న జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు**
**- జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్**

**మొగుడంపల్లి, ఆగస్టు 15 (జనం సాక్షి)**
మొగుడంపల్లి మండల పరిధిలోని ధనసిరి గ్రామంలో అమర వీర్ జవాన్ జ్యోతి స్మారక స్తూపం ఆవిష్కరణ జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ ఎంపీ బీబీ పాటిల్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ధనసిరి గ్రామంలోని ఎంతోమంది యువత సైన్యంలో చేరి దేశ సేవ చేస్తున్నారు. సుమారు 50 మందికి పైగా సైన్యంలో పనిచేశారు. కొంతమంది పదవి విరమణ పొంది ఆయా శాఖలలో విధులు నిర్వహిస్తున్నారు. పదవి విరమణ పొందిన వారు యువతను ఆర్మీలో చేరెందుకు ప్రోత్సహిస్తుంటారు. దీనికి చిహ్నంగ అమర జవానుల జ్ఞాపకార్థం, విశ్రాంత జవాన్లు, గ్రామస్తులు కలిసి గ్రామంలో వీర్ అమర్ జవాన్ జ్యోతి స్మారక స్తూపం నిర్మించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



# త్యాగధనుల అడుగుజాడల్లో కలిసి శ్రమిద్దాం










- ఘనంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లోలో
- ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- అభివృద్ధి సంక్షేమ పథకాలపై వివిధ స్టాల్స్ ఏర్పాటు
- ఉత్తమ సేవలందించిన అధికారులకు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేత
- ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమగ్ర సమాచారాన్ని వివరించిన మంత్రి

**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 15 (జనం సాక్షి):** ఎందరో మహనీయుల త్యాగాలతో దేశానికి స్వాతంత్ర్యం సాధించుకున్నాం... డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అధ్వర్యములో రూపొందించ బడిన రాజ్యాంగం మన దేశాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచేలా చేసింది... మన ఆకాంక్షలను అర్థం చేసుకొని, మన సమస్యలను పరిష్కరించే ప్రజాస్వామ్య భారతదేశాన్ని రూపొందించు కున్నాం. భారత జాతి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు పోరాడిన త్యాగ ధనులందరికి ఈ సందర్భంగా జోహార్లు అర్పిస్తున్నట్లు జిల్లా ఇన్చార్జి మంత్రి జి వివేక్ వెంకటస్వామి అన్నారు. మెదక్‌లో శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ డివి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి డిఆర్ఓ భుజంగరావు, వివిధ శాఖలకి చెందిన అధికారు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేసిన తెలంగాణ వీరులకు జేజేలు పలుకుతు, ఈ పోరాటంలో తమ ప్రాణాలు త్యాగం చేసిన తెలంగాణ అమరవీరు లకు ఘనమైన నివాళులు అర్పిస్తున్నాను. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనే ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి, ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినట్టు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారు. జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల సమాచారం మీ ముందు ఉంచుతున్నాను అన్నారు. శకటాలను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఇక్కడకు విచ్చేసిన ప్రజాప్రతినిధులకు, అధికా రులకు, సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ సంబురాలు



**శివ్వంపేట ఆగస్ట్ 15 జనంసాక్షి :** స్వాతంత్ర ధినోత్స వాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని అన్ని గ్రామాలతో పాటు మండల కేంద్రం శివంపేటలో శుక్రవారం భారత స్వాతంత్ర ధినోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా తాసిల్దార్ కమలాద్రి, ఎంపీడీవో వెంకటలక్ష్మి, సొసైటీ చైర్మన్ చింతల వెంకట్ రాం రెడ్డి, ఎస్సై మధుకర్ రెడ్డి, ఎంఈఓ బుచ్చానాయక్, ఏవో లావ ణ్య, డాక్టర్ సాయి సౌమ్య, వెటర్నరీ డాక్టర్ సంధ్యారాణి, కస్తూర్బా ప్రత్యేక అధికారి మంజుల, హెచ్ ఎం బాల చంద్రం, పంచాయతీ కార్యదర్శి రమాదేవి లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉప తాసిల్దార్ షఫియోద్దిన్, సొసైటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి లు ఉన్నారు.

**ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు**

**చిలప్ చేడ్,15ఆగస్టు జనంసాక్షి :** మండల కేంద్రమైన చిలప్ చేడ్ గ్రామంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక ఉన్నత పాఠశాల స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో



స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో అలాగే మండలంలోని ఆయా గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఆయా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సహదేవ్,డిప్యూటీ తాసిల్దార్ సింధుజ,ఎంపీడీవో ప్రశాంత్,ఎస్సై నర్సింలు,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు





**రెపరెపలాడిన మువ్వన్నెల జెండా**

**రేగోడ్ ,ఆగస్టు 15 (జనంసాక్షి):** రేగోడు మండల వ్యాప్తంగా 79 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు గ్రామపంచాయతీ ల వద్ద సెక్రటరీలు మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార కేంద్రం కార్యాలయం వద్ద చైర్మన్ రాజు యాదవ్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



**అట్టహాసంగా జాతీయ పతాకావిష్కరణ**

**పాపన్నపేట, ఆగస్టు 15 (జనంసాక్షి) :** 79 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుక శుక్రవారం పాపన్నపేట మండల వ్యాప్తంగా అట్టహాసంగా జరిగింది. ఎమ్మార్వో కార్యాలయం వద్ద తహసీల్దార్ సతీష్ కుమార్,మండల పరిషత్ కార్యాలయం వద్ద డిఏల్ పివో సురేష్ బాబు,ఠాణాలో ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,మండల వనరుల కేంద్రం వద్ద విద్యాధికారి ప్రతాప్ రెడ్డి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి అన్వర్,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద చైర్మన్ గునిశెట్టి మల్లేశం,ఏడుపాయల ఈవో కార్యాలయం వద్ద కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ మువెన్నెల జెండా ఎగురవేసి జాతీయ గీతాలాపన చేశారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, జి. చిన్నారెడ్డి





**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 15(జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుంచామని ఈ విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో ఉందని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, జి. చిన్నారెడ్డి,అన్నారు.శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానం లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వేడుకలు, ఘనంగా నిర్వహిచినారు. నాగర్ కర్నూల్ ఎం పి.మల్లురవి, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుళ్ల రాజేశ్వర్ రెడ్డిజిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయం, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, జి. చిన్నారెడ్డి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సర కాలంగా జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలియజేశారు. జిల్లాను అన్ని రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్ళి అభివృద్ధిలో ముందుంచేందుకు కృషి చేయాలని అధికారులను కోరారు. ౧రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కార్యక్రమాలలో మన జిల్లా సాధించిన ప్రగతిని ఒక్కొక్కటిగా మీ ముందు ఉంచుతున్నానని అన్నారు.మహాలక్ష్మి మన జిల్లాలో ఇప్పటికే దాదాపు 6 కోట్ల 57 లక్షల 12 వేల మంది మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకున్నారని తెలిపారు. ప్రయాణ ఛార్జీల భారం తగ్గిపోవటంతో మహిళలు దాదాపు 298 కోట్ల 90 లక్షల రూపాయలు ఆదా చేసుకున్నట్లయిందన్నారు.

**బైరంపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

**మాగనూరు (జనం సాక్షి) :** మండలం లోని బైరంపల్లి పాఠశాల లో శుక్రవారం 79 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర ఫలాలని, వాటిని మనం సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు.. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. పంచాయతీ సెక్రటరీ రాములు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మేఘన, అంగన్వాడి ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




**అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు**



**నర్వ ఆగస్టు 15 (జనంసాక్షి):**
నర్వ మండలంలోని రాయికోడ్ గ్రామంలోని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ముువ్వన్నెల జెండాను సంఘం అధ్యక్షులు యం శంకర్ ఆవిష్కరించారు.79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘనంగా జరుపుకున్నారు.అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు మల్లన్ కోటి శంకర్ భారత జెండా ఆవిష్కరణ అనంతరం స్వాతంత్ర సమరయోధుల గురించి మాట్లాడారు,వచ్చిన వారికీ స్వీట్స్ పంచి స్వాతంత్ర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కే జయరాములు,గ్రామ పెద్దలు ఆంజనేయులు గౌడ్,కాజా మైనుద్దీన్,మాజీ ఉపసర్పంచ్ రాయప్ప,పంచాయతీ కార్యదర్శి రమేష్,డి రాములు,మన్సూర్ పాషా,పి ఆనంద్,షఫీ యొద్దీన్,ఫయాజుద్దీన్,రామాంజనేయులు గౌడ్ ,మైబు,ఆరేళ్ల హనుమన్న,కొత్త మాలే లింగన్న, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కే శ్రీనివాసులు,నౌసు వెంకటయ్య, మ్యాతరి చెన్నప్ప, కే రాము,కే అనిల్,కే అంజి,ఎన్ అంజన్న,కోళ్ల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

**జ్ఞాన సంగమ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**కృష్ణ, ఆగస్టు 15 (జనం సాక్షి):** కృష్ణ మండలంలోని శ్రీ జ్ఞాన సంఘమ ప్రవైట్ పాఠశాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ గురుజాల శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎంతో మంది పోరాట యోధుల ఫలితంగా స్వాతంత్ర్యని సాధించుకున్నమన్నరు. విద్యార్థులు భవిష్యత్లో ఉన్నత చదువులు చదివి గొప్ప స్థాయిలో చేరాలని, కృష్ణ అమర్ దీక్షిత్ అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ షీలా మంజునాథ్ నారాయణ భట్, గీర్ తాత రవి, భీమ్, శివు, తాత తయప్ప, వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయుల బృందం, పాల్గొన్నారు.

**ఘనంగా మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**



**ఉర్కొండ ఆగస్టు 15, (జనం సాక్షి) :** మండల కేంద్రంతో పాటు గ్రామాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉర్కొండ మండల కేంద్రంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో తాహసిల్దార్ యూసుఫ్ అలీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు బహుకరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కృష్ణయ్య, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై కృష్ణదేవ జెండాను ఆవిష్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. స్థానిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు, కార్యాలయా సిబ్బంది పాల్గొన్నారు.

**కృష్ణ మండలంలో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం**

**కృష్ణ, ఆగస్టు 15 (జనం సాక్షి):** కృష్ణ
మండలం పరిధిలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం ఘనంగా 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో,ఎంపీడీఓ ,మండల విద్యాశాఖ కార్యాలయంపై ఎంఈవో,పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఎస్సై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అలాగే గ్రామ, గ్రామాన పంచాయితీ కార్యాలయం ఆవరణలో కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ , పాఠశాలలపై, ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి టిచర్ లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, జాతీయ, జెండా అవిష్కరణ చేశారు.విద్యార్థులు ప్రభాత పేరు నిర్వహించి జాతీయ నాయకులకు జే,,జేలు పలికారు.మిఠాయిలు పంచిపెట్టారు.



**అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు బూట్లు పంపిణీ**





**మహమ్మదాబాద్/గండీడ్,ఆగస్టు15 (జనంసాక్షి) :** 79వ స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకొని,మండల పరిధిలో వివిధ గ్రామాలలో పాఠశాలలో రెవెన్యూ కార్యాలయంలో పోలీస్ స్టేషన్లో రెపరెపలాడుతున్న ముువ్వన్నెల జెండాను ఎగరవేశారు.గాధిర్యాల్ గ్రామంలో పంచాయతీ కార్యాలయంపై స్పెషల్ ఆఫీసర్ మోతిమ్ జెండాను ఎగరవేశారు. అనంతరం అంగన్వాడి సెంటర్ లో పాఠశాలలో జరిగే జెండా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయుడు రాములు మాట్లాడుతూ,ప్రవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థు లకు మెరుగైన విద్యను అందిస్తామన్నారు. గత సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య కంటే ఈసంవత్సరం విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జి చంద్రయ్య మాజీ ఉపసర్పంచి బి రామకృష్ణ వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధతో విని తమ గ్రామానికి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు విద్యార్థులు మంచి పేరు తేవాలన్నారు.మా గ్రామం తరపున ఈసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేశామన్నారు.

**– ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు**

ఈసంవత్సరంలో జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాల విద్యార్థులకు షూజు బూట్లు పంపిణీ చేస్తామని అంబేద్కర్ యువజన సంఘం తరపున హామీ ఇచ్చారు.ఇచ్చిన మాటను గుర్తుపెట్టుకొని విద్యార్థులకు బూట్లు షోజు పంపిణీ చేసిన సందర్భంగా ఉపాధ్యాయుల బృందం ప్రత్యేకంగా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మోతిమ్,పంచాయతి సెక్రటరీ హాజీ,మాజీ ఉపసర్పంచి బి రామకృష్ణ, ఎంపిటిసి కోట్ల రాములమ్మ, హెడ్మాస్టర్ మహేశ్వర్,ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీకాంత్ రెడ్డి,జి కృష్ణయ్య,జి చంద్రయ్య,జి అంజలయ్య గ్రామ పెద్దలు యువకులు సంఘం సభ్యులు ఉపాధ్యాయుల బృందం అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

**పేట పిఏసిఎస్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
నారాయణపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 8:30 నిమిషాలకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నారాయణ పేట అధ్యక్షులు, డీసీసీబీ బ్యాంక్ డైరెక్టర్ డాక్టర్ కే నరసింహారెడ్డి పతాకా విష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు గట్టు విజయకుమార్ డైరెక్టర్లు మల్లేష్, రామచందర్,దాసరి సుశీలమ్మ, పద్మమ్మ,సంఘ సిబ్బంది, వ్యవసాయదారులు పాల్గొన్నారు.



# 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్లకు తెలంగాణ ఆర్థిక వ్యవస్థ

## శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి



**వనపర్తి బ్యూరో ఆగస్టు 15 జనంసాక్షి**

తెలంగాణ రైజింగ్ 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వనపర్తి జిల్లాలోని ఐ.డి.ఓ.సి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన లక్ష్యాల పై ప్రగతి నివేదికను చదివి వినిపించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులను శాలువా తో సత్కరించారు. వేదికపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ గిరిధర్ రావుల, వనపర్తి శాసనసభ్యులు తుడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, హాజరయ్యారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

పాఠశాలల విద్యార్థుల ద్వారా నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా, వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్సును ముఖ్య అతిథి మహేందర్ రెడ్డి, కలెక్టర్, ఎమ్మెల్యే లతో కలిసి తిలకించారు. ప్రభుత్వ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు సిబ్బందికి ముఖ్య అతిథి ప్రశంసా పత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వీరా రెడ్డి, డీఎస్పీలు, జిల్లా అధికారులు, వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమోదిని, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, సిబ్బంది, చిన్నారులు, ప్రజలు, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

### ముడుమాల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**కృష్ణ, ఆగస్టు 15 (జనం సాక్షి):** కృష్ణ మండలం ముడుమాల్‌లో, స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు దండు శేఖర్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. గ్రంథాలయ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ, మాజీ సర్పంచ్ యస్ అశోక్ గౌడ్, బిజెపి నాయకులు దండు రాఘవేంద్ర, దండు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు వాకిటి భీమశంకర్, కాద్రు తమ్మ ప్ప, గడుగు వెంకటేష్, బీఆర్‌యస్ నాయకులు జి వెంకటేష్, అంజప్ప, మజీద్ 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థుల పాటలు, ఉపన్యాసాలు, అభినయ గేయాలు ఆకట్టుకున్నాయి. తదనంతరం అతిథులు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం జరిగిన విధానం, దేశ నాయకుల త్యాగాలను స్మరించుకున్నారు. అదేవిధంగా గతంలో ముడుమాలలో పనిచేసిన మన్యం కొండకీ శే అబ్దుల్ హామీద్ జ్ఞాపకార్థం విద్యార్థులకు గ్రంథాలయాన్ని ప్రారంభించి, విద్యార్థులకు అందుబాటులో తీసుకు వచ్చారు. అనంతరం దాత గడుగు వెంకటేష్, అతిథులు చేతుల మీదుగా కబడ్డీ, స్కిప్పింగ్, ముజ్యికల్ చైర్, బాస్కేట్ బాల్, డ్రాయింగ్,క్విజ్, పద్యాల పోటీ, ఎక్కాల పోటీలలో గెలు పొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. కార్యక్రమం ముగి సిన విద్యార్థులకు, అతిథులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు స్వీట్స్, టిఫిన్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భారతి,రవి కుమార్,ఆస్మానిషాత్,జ్యోతి, పద్మావతమ్మ, వాలంటీర్ శిరీష, పూర్వ విద్యార్థులు కోమటి రఘు,దండు







శ్రీనంద్, మౌల, శ్రీనివాస్ గౌడ్,టి నరసింహ, ఏల్పేటి వెంకటేష్,రిపోర్టర్ చెన్నయ్య గౌడ్, విద్యార్థుల తల్లిదం డ్రులు ఏల్పేటి మారేప్ప, యువరాజ్,రామప్ప, మారేప్ప, శ్రీను,రాజేందర్ గౌడ్,రఫీ,మైనుద్దిన్,మంగలి రమేష్,గోపాల్, వైకృష్ణయ్య,రంగప్ప తదితరులు పాల్గొన్నారు.

### పేటలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. పురస్కరించుకుని నారాయణపేట జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతం, జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ సిఈఓ జ్యోతి, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రాంచందర్,మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ భోగేశ్వర్లు జాతీయ పతాకా న్ని ఆవిష్కరించారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయా లు, విద్యాసంస్థలలో జాతీయ జెండా ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పి. ప్రజలకు, జిల్లా అధికారులకు, సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ నాడు ఎందరో త్యాగధనుల పలితం, నేడు దేశ ప్రజల ంతా స్వేచ్ఛ వాయు వులు పిలుస్తూ స్వతంత్ర దినోత్సవం జరుపుకుంటు మని అన్నారు.

### కోర్టు భవనంపై జెండా ఎగరవేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 15:(జనం సాక్షి)**

భారత దేశ 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కోర్టు భవనంపై జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ త్యాగధనుల త్యాగాలను ఎల్లవేళలా గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి కళ్యాణ్ చక్రవర్తి, ఎస్సీ ఎస్టీ కోర్టు న్యాయమూర్తి శారదా దేవి, మొబైల్ ఎక్సైజ్ న్యాయమూర్తులు మనవరు హుస్సేన్, రవిశంకర్, న్యాయశాఖ సిబ్బంది న్యాయవాదులు పాల్గొన్నారు. విద్యార్థుల కార్యక్రమాలు అలరించాయి. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి అనంతరెడ్డి సంఘ కార్యాలయ భవనంపై జాతీయ జెండాను ఎగరవేశారు. న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పలు క్రీడా పోటీల్లో జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి బహుమతులు అందజేశారు.

### తూప్రాన్, మనోహరాబాద్ మండలాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు











**తూప్రాన్ ఆగస్టు 15 (జనం సాక్షి):** తూప్రాన్ మనోహరాబాద్ మండలాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కనుల పండుగ ఘనంగా జరిగాయి తూప్రాన్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ జయచంద్ర రెడ్డి డిఎస్పి కార్యాలయంలో డిఎస్పి నరేందర్ గౌడ్ తూప్రా మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గణేష్ రెడ్డి ప్రాథమిక సహకార కేంద్రం కార్యాలయంలో చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి తూప్రాన్ టోల్గేట్ వద్ద యూనియన్ అధ్యక్షులు చిట్కుల మైపాల్ రెడ్డి జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీనివాస రావు ఆధ్వర్యంలో పథకావిష్కరణ చేశారు తుఫాన్ ఈ వీడియో కార్యాలయం విలంలో ఎంపీడీవో సతీష్ తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాస్ అని ప్రభుత్వ కార్యాలయంలో ప్రభుత్వ అధికారులు మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయ వద్ద సెక్రటరీలు పథకావిష్కరణ చేశారు తూప్రాన్ ఆర్యవైశ్య సంఘం భవనంలో అధ్యక్షులు కోవూరు శ్రీనివాస్ పతకావిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో హైవే జిల్లా అధ్యక్షులు ఉప్పల నరసింహులు గుప్త కుమార్ బాలేష్ గుప్తా గుప్తా తదితరులు పాల్గొన్నారు.

### చేర్యాలలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**చేర్యాల ఆగస్టు 15 (జనంసాక్షి) :** చేర్యాల మండల వ్యాప్తంగా స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. చేర్యాల తహసిల్దార్ కార్యాలయంలో ఎంఆర్ఓ దిలీప్ నాయక్ జెండా ఎగరవేశారు. కోర్టులో జడ్జి, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నాగేంద్ర కుమార్, చేర్యాల సర్కిల్ కార్యాలయంలో సిఐ ఎల్. శీను, చేర్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడిఓ మహబూబ్ ఆలీ,ఎంఈఓ కార్యాలయంలో మండల విద్యాధికారి అధికారి రచ్చ కిష్టయ్య, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ మనోహర్, మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేసి ర్యాలీ నిర్వహించి ఘనంగా స్వాతంత్ర వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకల సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగానే ఈ స్వేచ్ఛ వేడుకలు నిర్వహించుకుంటున్నామన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.



# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



- త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఎ.పి.జితేందర్ రెడ్డి

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 15 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథిగా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు క్రీడా వ్యవహారాలు ఎ.పి. జితేందర్ రెడ్డి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు వివరాలను తన సందేశం ద్వారా తెలియజేస్తూ, భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శమని, స్వాతంత్ర్యం తరువాత పేదరికం, అసమానతలు,అస్పృశ్యతపై పోరాటం ప్రారంభించి ప్రజాస్వామ్య పునాదులు వేసినట్లు తెలిపారు. అనంతరం దేశభక్తి ఉట్టిపడేలా బాల భవన్, వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేసి ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

**ఐడీఓసీలో పథకావిష్కరణ గావించిన జిల్లా కలెక్టర్ :** అంతకు ముందు జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా అధికారులతో కలసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర సమర యోధులకు ఘనంగా నివాళు అర్పించారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ శాసనసభ్యులు విజయుడు,జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో అలివేలు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమ ంతు వివిధ శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**తక్షశిల ఉన్నత పాఠశాల స్వాతంత్ర్య దినోత్సవం సంబరాలు**





**మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 15 (జనం సాక్షి)**
స్థానిక మహబూబ్ నగర్ లోని తక్షశిల ఉన్నత పాఠశాల స్వాతంత్ర్య దినోత్సవం మరియు కృష్ణష్టమి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు సంస్కృతి కార్యక్రమలని నిర్వహించారు. చిన్నరులందరూ ఆటా పాటలతో సంతోషంగా ఆడి పాడుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె సౌమ్య మేడమ్ గారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్యార్థులు ఉన్నాత శికారాలకు ఎదగాలని అన్నారు. విద్యార్థుల సంస్కృతి కార్యకలపాలు అందరినీ ఆకటుకునాయని వారి నైపుణ్యని కొనియాడారు. ఆట పాటలలో నైపుణ్యం కనబరిచిన విద్యార్థులకు బహుమతులందజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎజీఎం భాస్కర్ రెడ్డి, కోఆర్డినేటర్ రఘు, ప్రధానో పాధ్యాయులు కె సౌమ్య, డీన్, ఇన్చార్జులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పిఈటిలు, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

**వాడవాడలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**




**మాగనూర్ (జనం సాక్షి):** మండలం కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంపై ఇంచార్జ్ తహశీల్దార్, ఎంపీడీఓ కార్యాలయంపై ఎం.పీ.ఓ శ్రీనివాస్, పోలీస్ స్టేషన్‌పై ఎస్సై అశోక్ బాబు, గ్రామ పంచాయతీ దగ్గర పంచాయతీ కార్యదర్శి తిమ్మప్ప, రైతు వేదిక దగ్గర ఏ ఈ ఓ పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే గ్రామ గ్రామాన పంచాయితీ కార్యాలయాలపై కార్యదర్శులు, ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలపై ప్రధానో పాధ్యాయులు జెండావి ష్కరణ చేశారు. విద్యార్థులు ప్రభాత పేరి నిర్వహించి జాతీయ నాయకులకు జే జేలు పలికారు. అనంతరం బహుమతులు ప్రధానం చేశారు.

**ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

- మెరుగైన ఆరోగ్య సేవలు ప్రజలకు అందించి దేశానికి తోడ్పడుదాం
- ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి మెడికల్ సూపరిండేట్ డాక్టర్ టి.ఉషారాణి





**నాగర్ కర్నూల్ ఆర్సీ, ఆగస్టు 15 (జనంసాక్షి):** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి మెడికల్ సూపరిడెంట్ డాక్టర్ టి. ఉషారాణి మాట్లాడుతూ ఎందరో త్యాగదనుల, సమరయోధుల వీర పోరాట ఫలితమే, నేటి స్వాతంత్ర ఫలితాలని అన్నారు. స్వాతంత్ర సమరయోధుల వీరులను పలువురు స్మరించారు. మన పరిధిలోని ఆరోగ్య సేవలను ఈ ప్రాంత ప్రజలకు మెరుగ్గా అందించి దేశ భక్తిని, సౌభ్రాతృత్వాన్ని చాటుదామని, ప్రజలకు ఆరోగ్యపరంగా సేవలు అందించి,దేశానికి, సమాజ ఆరోగ్య రక్షణకు తోడ్పాటు అవుదామని అన్నారు. వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్లు, ఇతర ఆరోగ్య సిబ్బంది సాంస్కృతిక కార్యక్రమాలు పాటలతో అలరించారు. సివిల్ సర్జన్ రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవి శంకర్ నాయక్, స్త్రీ వైద్య నిపుణులు ప్రొఫెసర్ డాక్టర్ వి.నీలిమ, ప్రొఫెసర్ డాక్టర్ ఉమాకాంత్, డాక్టర్ శంకర్, డాక్టర్ అజీమ్, పరిపాలనాధికారి వసంత్ కుమార్, రామచంద్రయ్య, నర్సింగ్ ఆఫీసర్లు రాజు, కిరణ్, జ్ఞానేశ్వరి ,నిర్మల, పలు విభాగాల ప్రొఫెసర్లు, వైద్యులు నర్సింగ్ ఆఫీసర్లు హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ టి. యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

**మహనీయుల విగ్రహాల దగ్గర స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

- జాతీయ జెండా ఆవిష్కరించిన మాజీ సర్పంచ్ పాడువు శ్రీనివాసులు

**రేవల్లి, ఆగస్టు 15 (జనంసాక్షి) :** గోపాల్ పేట మండల కేంద్రంలోని మహనీయులు డాక్టర్. బీ. ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాల దగ్గర స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మహనీయుల విగ్రహాలను పూలమాలతో సత్కరించారు. అనంతరం గోపాల్ పేట మాజీ సర్పంచ్ శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గంధం నాగరాజు, కొంకి రమేష్, చెన్నగళ్ళ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ బాలరాజు, శివన్న, కేతెపల్లి వెంకటయ్య, మతీన్, ధన్వాడ నాగరాజు, చెన్నగళ్ళ వెంకటేష్, జోగు రమేష్, కర్రోళ్ల బాలు, కాశినాథ్, బోడోళ్ళ రాములు, యాపచెట్టు సుదర్శన్, మధార్ రత్నయ్య, యాపచెట్టు దేవన్న, బురాన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.







**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**నాగర్ కర్నూల్ ఆర్సీ, ఆగస్టు 15(జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహ భరితంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డాక్టర్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అనంతరం, జాతీయ గీతం ఆలపించారు. స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించారు. దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడి బాధ్యతపై ఎమ్మెల్యే ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్స్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు**



**రాజాపూర్, ఆగస్టు 15(జనంసాక్షి) :** మండల పరిధిలోని గ్రామాల్లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాధాకృష్ణ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తెర కృష్ణయ్య, బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు అనంద్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్ వారి పార్టీ కార్యాలయల పరిధిలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. మండల ప్రజల కు 79 వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**వీపనగండ్ల మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

**వీపనగండ్ల, ఆగస్టు 16( జనం సాక్షి )**
వీపనగండ్ల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ వరలక్ష్మి, మండల ప్రజాభివృద్ధి పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ రావు,స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ కే.రాణి, మహిళా మండలి సమాఖ్య కార్యాలయంలో ఎత్తం చిట్టెమ్మ, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్, బాలికల పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రియాంక, వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్, గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి వరలక్ష్మి,పశువుల ఆసుపత్రిలో కాంపౌండర్ శ్రీధర్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు, ప్రభుత్వ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




**ఊరుకొండ మండలంలో ర్యాలీలో విద్యార్థులు**





## మరోసారి మానవత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

**- కాలేజ్ ఫీజు కోసం 1 లక్ష 40 వేల రూపాయల చెక్కు అందజేత**

**నాగర్ కర్నూల్ ఆర్సీ, ఆగస్టు 15 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తాడూర్ మండలంలోని గోవిందాయపల్లి గ్రామానికి చెందిన ఎల్లయ్య కుమారుడు శివ ప్రసాద్ నాగర్ కర్నూల్ ప్రభుత్వ వైద్యకళాశాలలో ఎంబీబీఎస్ విద్యను అభ్యసిస్తు న్నాడు. వారికి కాలేజ్ ఫీజ్ కోసం శుక్రవారం నాడు 1,40,000/- రూపాయల చెక్కును వారి తండ్రి ఎల్లయ్యకి అందజేసిన మాజీ శాసన సభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి, సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా శివ ప్రసాద్ కాలేజ్ ఫీజు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిండు కుండల్లా చెరువులు



**ఉర్కొండ ఆగస్టు 15, (జనం సాక్షి)**
మండలంలో నిన్న మొన్నటి వరకు చుక్క నీరు లేక ఎండిపోయిన చెరువులు, కుంటలు ఇప్పుడు కళకళలా లాడుతున్నాయి. గత వారం రోజులలో రెండుసార్లు భారీ వర్షాలు పడటంతో చెరువుల్లోకి కుంటల్లోకి నీరు వచ్చి చేరుతుంది. కొన్ని చెరువులు సగానికి పైగా నిండగా కొన్ని చిన్న చెరువులు అలుగులు పారుతు న్నాయి. చెరువులు కుంటలు నిండడంతో ఖరీఫ్ పంటకు డోకా ఉండదని రైతులు ఆశా భావం సంతోషాన్ని వ్యక్తం చేశారు. చెరువులు నిండటంతో బోరు బావులు ఊటపడుతున్నాయి. ఏండి పోతాయన్న పంటలు వర్షం పడటంతో మొక్కజొన్న, పత్తి వేసిన రైతుల ముఖాలలో సంతోషం కనబడింది.

## విద్యుత్ షాక్‌కు గురై పాడి పశువులు మృతి

**రాజాపూర్, ఆగస్టు 15(జనంసాక్షి) :**
బాలానగర్ మండలంలోని తిరుమలగిరి గ్రామపంచాయితి పరిధిలోని బాల్యానాయక్ తాండాకు చెందిన హన్మంతు, నాలుగు ఆవులను 8నెలల క్రితం మహారాష్ట్ర నుండి కొనుగోలు చేసి తెచ్చుకున్నాడు. వాటి పాలతోనే జీవనం సాగించేవాడు. గురువారం రాత్రి రోజు మాదిరిగానే పాలు పితికి, ఆవులను షెడ్ లో కట్టి వెళ్ళాడు శుక్రవారం ఉదయం వచ్చి చూడగా షెడ్‌లోని సర్వీస్ వైరు తెగి నాలుగు ఆవులపై పడటంతో మృతి చెందాయని రాజాపూర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై శివానందం కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు.



# శ్రీ కృష్ణ స్వామి బ్రహ్మోత్సవాలు పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**మల్దకల్ ఆగస్టు15 (జనంసాక్షి)** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మల్దకల్ మండలం పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో కృష్ణాష్టమి సందర్భంగా ఈనెల 16,17,18 తేదీలలోజరిగే స్వయంభు శ్రీ కృష్ణ స్వామి వారి దేవస్థానం బ్రహ్మోత్స వాములు ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆలయ కమిటీ చైర్మన్, గ్రామస్తులు ఎమ్మెల్యే కి శాలువా కప్పి సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించాలని, గ్రామంలో స్వయంభు కృష్ణ స్వామి వారి జన్మాష్ట వేడుకలకువివిధ గ్రామాల నుండి వచ్చే భక్తులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి ఎలాంటి ఇబ్బంది లేకుండా భక్తులకు ప్రజలకు స్వామివారిని దర్శించుకుని వారు మొక్కలను చెల్లించుకునే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు. దేవాలయ అభివృద్ధికి నా వంతు సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈవో పురేందర్, నాయకులు తూంకృష్ణరెడ్డి,రమేష్,రామ్ గోపాల్, ధర్మ నాయుడు, శేఖర్ రెడ్డి, మొయినుద్దీన్,మౌలిల్ తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి జిల్లాలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు









**జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ**









**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 15( జనం సాక్షి)**
79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకలు ఉత్సాహంతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రగతి నివేదికను ప్రజలకు చదివి వినిపించారు. శకటాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్తమ సేవలందించిన వివిధ శాఖల ఉద్యోగులకు మంత్రి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యా శాఖ సంచార విజ్ఞాన ప్రయోగశాల వాహనాన్ని మంత్రి ప్రారంభించారు. టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**కలెక్టరేట్‌లో జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్**

స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వతంత్రాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్ లో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి లతో కలిసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లో జాతీయ పతాకాన్ని



జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని ఉద్యోగులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో ఉద్యోగులు తమ విధి నిర్వహణలో అంకితభావాన్ని ప్రదర్శించాలన్నారు. జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతం ఆలపించారు. అడ్మినిస్ట్రేటివ్ అధికారు ఇ. కళ్యాణి, సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, డి4సి డిఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, ఎఆర్. డి.యస్.పి ఎ.నరేందర్, యస్.బి. ఇన్స్పెక్టర్స్ కిరణ్ కుమార్, డి.సి.ఆర్.బి. ఇన్స్పెక్టర్ రమేష్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి ఆర్.ఐ. లు రామరావ్, రాజశేఖర్ రెడ్డి, డానియెల్, యస్.బి.,డి.సి. ఆర్.బి. యస్.ఐ.లు, డి.పి.ఒ సూపరింటెండెంట్లు అశోక్, మోహనప్ప పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా..











**మక్తల్, ఆగస్టు 15 (జనంసాక్షి)**

మక్తల్ పట్టణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, పోలీస్ స్టేషన్, తసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో, వ్యవసాయ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం వంటి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు.

పట్టణంలోని క్యాంపు కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, వారి పోరాట స్ఫూర్తితోనే మనం ఈ రోజు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉందని, అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. అదేవిధంగా ఆజాద్ నగర్ చౌక్, మున్సిపాలిటీ కేంద్రం, ఎమ్మార్వో కార్యాలయాల్లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కొండయ్య పాల్గొన్నారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ఘనంగా ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలల్లో స్వతంత్ర వేడుకలు**

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 15(జనం సాక్షి) :** ఎర్రవల్లి మండల పరిధిలోని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు విద్యార్థుల చేత ఆట పాటలతో, సృజనాత్మకతతో, పిరమిడ్, సాంస్కృతిక కార్యక్రమాలు,స్వతంత్ర వేడుకలతోపాటు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులలో దేశభక్తి పెంపొందడానికి ఇటువంటి వేడుకలు దోహదపడతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్యాట్ల లక్ష్మీరెడ్డి అన్నారు.పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు జిల్లాస్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానంలో వచ్చిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ కాలేజ్ ఫీజు చెల్లిస్తానని ప్రధానోపాధ్యాయుడు పి .లక్ష్మిరెడ్డి సభాముఖంగా ప్రకటించారు. మాజీ సర్పంచ్ మధు నాయుడు, ఉప సర్పంచ్ మునిస్వామి, పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

**రాజాపూర్ మండలంలో..**

**రాజాపూర్, ఆగస్టు 15(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్సై శివానందం జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం విలేఖరులకు రేయిన్ జాకెట్ లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, రమణ, నరహరి, యాదయ్య, బిఆర్ఎస్ నాయకులు బచ్చిరెడ్డి, సత్తయ్య, అచ్చయ్య , మాజీ ఎంపీపీ హన్మగళ్ల నర్సింహులు తదిరులు పాల్గొనడం జరిగింది.

**ఏడిపిఏ ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు**

**మానవపాడు, ఆగస్టు 15 (జనం సాక్షి)**

అల్లంపూర్ డివిజన్ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. అలంపూర్ చౌరస్తాలోని ఏడిపిఏ కార్యాలయము నందు 79వ స్వాతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమమునకు ఏడిపిఏ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో, జెండా ఆవిష్కరణ ఏడిపిఏ అధ్యక్షులు రెవ. ఎంజె.శామ్ సన్ ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా రెవ. బిషప్. అమ్రోజ్ పాలుగోన్నారు. రెవ.కావలి ఇమ్మానియేల్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. క్రైస్తవ పాస్టర్లు దైవ భక్తులమే కాదు దేశ భక్తులమని దేశం కొరకు ప్రార్థన చేసేది క్రైస్తవులమేనని తెలియపరిచారు.ఈ కార్యక్రమానికి కమిటీ వారు రెవ. ఎ. సురేష్ కుమార్ రెవ.ఎజ్రా సామ్యూల్ రెవ.యేసేపు రెవ.ఎ.దానియేలు రెవ. యూ. రవి కుమార్ రెవ.ఎం ప్రసాద్ పి.హనోక్ రెవ.సిహెచ్.కృపాకర్ రెవ. ఎలీషా రెవ. ఆర్ పి. జయప్రకాశ్ రెవ. నరేష్ పాల్ రెవ. ఆశీర్వాదం మండల కోఆర్డినేటర్స్ పాస్టర్.దాసన్న షాలేం రాజు నిస్సి గాస్పల్ ఉమెన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కావలి. హేమీమా బ్రదర్. ఏ. చక్రీ పాస్టర్ ఎజ్రా సామెల్, డీకే.మధు పాల్గొన్నారు.

**మిడ్జిల్ మండలంలో..**

**మిడ్జిల్ ఆగస్టు 15 (జనం సాక్షి) :** మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తాసిల్దార్ కార్యాలయంపై తాసిల్దార్ రాజు, పోలీస్ స్టేషన్ పై ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు, మండల పరిషత్ కార్యాలయం పై ఎంపీడీవో గీతాంజలి, వ్యవసాయ కార్యాలయం పై ఏవో సిద్ధార్థ మరియు పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు పాఠశాలలపై జాతీయ జెండాలను ఎగరవేశారు.

**జెండాను ఎగురవేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి,ఆగష్టు15(జనంసాక్షి):** మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి స్థానిక నాగవరం సమీపంలో గల బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకున్నారు. బి.ఆర్.ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,గంధం. పరం జ్యోతి,మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం,వనం.రాములు,బాలరాజు,కర్రెస్వామి,దిలీప్ రెడ్డి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మదినిండా దేశభక్తి**

**భూత్పూర్ ఆగస్టు 15 (జనంసాక్షి):** మండల వ్యాప్తంగా 79 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిషన్ ,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ చంద్రశేఖర్,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ప్రభాకర్,మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ నూరుల్ నజీబ్, జాతీయ జెండాని ఎగురవేశారు.వివిధ వాడలలో గల ప్రభుత్వ కార్యాలయలు,ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీలు, ప్రైవేటు పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేశారు.సాహితీ ఉన్నత పాఠశాల విద్యార్థులు వివిధ నాయకుల వేషధారణలో, సాంస్కృతిక ప్రదర్శనలు చేసి ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా అధికారులు, రాజకీయ నాయకులు మాట్లాడుతూ,ఎందరో మహనీయుల పోరాట త్యాగఫలమే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని ఆ నాయకులను ఏనాటికి మరిచిపోరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో**

**శ్రీరంగాపూర్ ఆగస్టు 15 (జనం సాక్షి) :** మండల కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పోలీస్ స్టేషన్ లో జెండా ఆవిష్కరణ ఎస్సై రామకృష్ణ, బస్టాండ్‌లో గాంధీ విగ్రహం నారాయణ, జ్యోతిరావు పూలే బిజెపి అధ్యక్షుడు విష్ణు వర్ధన్ నాయుడు, మరియు అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రాజేష్, పిఎసిఎస్ ప్రజెంట్ జగన్నాథం నాయుడు, ఎంపీడీవో కార్యాలయంలో రవి నారాయణ, తాసిల్దార్ కార్యాలయంలో రాజు, గ్రామపంచాయతీ దగ్గర ఎంపీ ఓ రాజు, అగ్రికల్చర్ కార్యాలయంలో హైమావతి, మండల సమైక్యలో అధ్యక్షురాలు మల్లేశ్వరి , అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో మరియు కంబాలాపూర్ గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు యాదవ్, కంబాలాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు మురళీధర్ రెడ్డి, అన్ని కార్యాలయాల్లో 79వ వేడుకలను ఘనంగా నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో నృత్య ప్రదర్శనతో ఘనంగా నిర్వహించి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.






# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**





**మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 15:(జనం సాక్షి)** ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఎగురవేశారు. మహనీయుల ఆశయ సాధనకు అనుగుణంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. అనంతరం ఉద్యమ ప్రతిభ కనబరచిన అధికారులకు ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పాఠశాల విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో సందర్భంగా మహబూబ్ నగర్ ఎం.పి డి.కే.అరుణ, శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి డి.జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి పాల్గొన్నారు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**



**జడ్చర్ల, ఆగస్టు 15 (జనంసాక్షి):** జడ్చర్ల పట్టణం, మండల కేంద్రంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వాడవాడలా జాతీయ జెండా రెపరెపలాడింది. శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, పలు ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, పలుచోట్ల నాయకులు, యువకులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. మున్సిపాలిటీ పరిధిలోని పాత బజార్ గాంధీ చౌక్ దగ్గర, వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాల వద్ద నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపాలిటీ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన వేడుకలలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బాదేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకలలో చైర్ పర్సన్ హాజరై ఎన్.సి.సి విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించారు. తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ నర్సింగ రావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విజయ్ కుమార్, పోలీస్ స్టేషన్ లో సీఐ కమలాకర్, పలు ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే పదవ తరగతి పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అందించే పదివేల రూపాయల ప్రోత్సాహక బహుమతి, ప్రశంసా పత్రాన్ని జిల్లాలో రెండో స్థానం సాధించిన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని అనన్య జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకలలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి, కలెక్టర్ విజయేందిర బోయి చేతుల మీదుగా అందుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, ఉపాధ్యాయులు సయ్యద్ ఇబ్రహీం, గోపాల్, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

**మహనీయుల ఆశయాలను కొనసాగిద్దాం**

**- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు**

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 15(జనం సాక్షి)**

దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలు మరువలేనివి అని, వారి ఆశయాలను మనమందరం కొనసాగించి దేశ అభివృద్ధిలో పాటు పడాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ జాతీయ జెండాను ఎగరవేసి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సేవ, ఉత్తమ సేవ పతకాలలో జిల్లా నుండి సేవ



పతకాలకు ఎంపిక అయిన పది మంది అధికారులకు జిల్లా ఎస్పీ పతకాలు అందజేశారు. డీఎస్పీ వై.మొగిలయ్య, సాయుధ దళ డి.ఎస్.పి టి. నరేందర్ రావు, కార్యాలయ ఏవో బి. సతీష్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, గద్వాల సిఐ టి. శ్రీను, అలంపూర్ సిఐ జి రవిబాబు శాంతినగర్ సిఐ టాటా బాబు, ఆర్ ఐ. వెంకటేష్ , ఐటీ,డిసి ఆర్బి,ఎస్బి, భరోసా విభాగాల అధికారులు,సిబ్బంది అన్ని పోలీస్ స్టేషన్స్ ఎస్సై పాల్గొన్నారు.

**పంచాయతీ రాజ్ కార్యాలయంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు**



**మానవపాడు, ఆగస్టు 15 (జనం సాక్షి) :** మానపాడు మండల కేంద్రంలోని.. స్థానిక పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయం దగ్గర..డి ఈ ఈ రెడ్డప్ప ఆధ్వర్యంలో, 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రెడ్డప్ప మాట్లాడారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రెడ్డప్ప, అలంపూర్ డిప్యూటీ సలీం, వడ్డేపల్లి ఏ ఈ ఈ ప్రశాంత్, అలంపూర్ ఏఈ భాను ప్రకాష్, ఇటిక్యాల్ ఏ ఈ ఈ భరత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మల్దకల్ లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

**మల్దకల్ ఆగస్టు 15(జనంసాక్షి) :** మండల మండల కేంద్రంలోని శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా తాసిల్దార్ కార్యాలయం ముందు తాసిల్దార్ ఝూన్సీరాణి, మండల పరిషత్ కార్యాలయం ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి,పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై నందీకర్ జాతీయ జెండాను ఎగరవేశారు.ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ స్వరూప రాణి, గ్రామపంచాయతీ వద్ద పంచాయతీ కార్యదర్శి మాబి, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ కృష్ణ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద జిహెచ్ఎం సురేష్,కస్తూర్బా గాంధీ విద్యాలయం వద్ద ఎస్ఓ విజయలక్ష్మి, సింగిల్ విండో కార్యాలయం వద్ద అధ్యక్షుడు తిమ్మారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.ఆయా గ్రామాలలో పాఠశాలలో విద్యార్థులు ఉదయము ప్రభాతబేరి నిర్వహించి అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.









**నారాయణపేట జిల్లా బిజెపి కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ ,బిజెపి రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండురెడ్డి,పి.శ్రీనివాసులు,రఘు రామయ్య గౌడ్,నందు నామాజీ,సిద్ది వెంకట్ రాములు,మిర్చి వెంకటయ్య, ఆశప్ప,లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్,సుజాత కృష్ణ,పట్టణ అధ్యక్షుడు పి.వినోద్ కుమార్, నాయకు లు సత్య రఘుపాల్,చిన్న రఘు,సైదప్ప,సాయి బన్న, నారాయణరెడ్డి,విజయ్,లక్ష్మీకాంత్,హన్మతురావు,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో**

**సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా అడ్వకేట్ భగవాన్ శ్రీ విష్ణుదేవ ప్రభు**

**భూత్పూర్ ఆగష్టు 15(జనంసాక్షి):** మండల కేంద్రంలోని కేజీవిబి బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా అడ్వకేట్ భగవాన్ శ్రీ విష్ణుదేవ ప్రభు పాల్గొని విద్యార్థులకు జాతీయభావము జాతీయ సమగ్రత కలిగించే విధంగా ప్రసంగించారు. మహాభారత్ పార్టీ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నాయకులు విజయ కుమార్, బిజిలి బాలరాజ్ ,సత్యనారాయణ గౌడ్ ,నశీరుద్దీన్ పాల్గొన్నారు.

**రెపరెపలాడిన మువ్వన్నెల జెండా**

**చిన్నశంకరంపేట ఆగస్టు 15(జనం సాక్షి) :** చిన్నశంకరంపేట మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ జెండాలతో పతాక ఆవిష్కరణ రెపరెపలాడింది. మండల కేంద్రంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో మాలతి,పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ నారాయణ గౌడ్, వనరులయందు ఎంఈఓ పుష్ప వేణ, ఎంపీడీవో కార్యాలయం ముందు దామోదర్, వ్యవసాయ కార్యాలయం లక్ష్మీప్రసన్న, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్, అమరవీరుల స్థూపం యందు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాన సత్యనారాయణ, లక్ష్మారెడ్డి, గజగట్లపల్లిలో ప్రధానోపాధ్యాయులు గాలయ్య గ్రామ పంచాయతీ సంతోష్,జడ్పీ పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు దీప్లా రాథోడ్, పంచాయతీ కార్యాలయం ఈవో ప్రదీప్, లైబ్రరీ గణేష్, పతాకావిష్కరణ చేశారు.వాడ వాడల మువ్వన్నెల జెండా రేపరెపలాడింది.

**పిఏసిఎస్ లో జాతీయ జెండా ఆవిష్కరించిన చైర్మన్ గజేందర్ రెడ్డి**

**ఉండవెల్లి మండల పరిధిలోని..** కలుగొట్ల గ్రామంలో ఉన్న పిఏసిఎస్ సొసైటీ ప్రాంగణంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ పుల్లూరు గజేందర్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు.



# ఊరురా జాతీయ జెండా ఆవిష్కరణ





**న్యాల్ కల్, ఆగస్టు 15, (జనం సాక్షి) :**
స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఊరూరా ఘనంగా జరుపుకున్నారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, యువకులు, మహిళలు, తదితరులు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పాల్గొని జాతీయ పథకానికి వందన సమర్పణ గావించారు. తహసిల్దార్ కార్యాలయంలో ప్రభులు, హద్దునూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై సుజిత్, ఎంపీడీవో కార్యాలయంలో శ్రీనివాస్, ఎంఆర్సిలో మారుతీ రాథోడ్, ప్రభుత్వ ఆసుపత్రులు, విద్యాసంస్థలు, అంగన్వాడి కేంద్రాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థల సంఘాల ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధికార, విపక్ష పార్టీలకు చెందిన నాయకులు, స్వచ్ఛంద సంస్థల యువకులు, తదితరులు పాల్గొన్నారు.

**సదాశివపేటలో..**
79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు స్థానిక పోలీస్ స్టేషన్, పురపాలక సంఘం, తహసిల్దార్ కార్యాలయాల్లో సీఐ వెంకటేశం, మున్సిపల్ కమిషనర్ ఉమా, తహసిల్దార్ సరస్వతీలు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. దేశానికి త్యాగమూర్తులు చేసిన సేవలు, త్యాగాలు మరువలేని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**జోగిపేటలో..** స్వాతంత్ర వేడుకలను పురస్కరించుకొని అందోల్ మండలంలోని గ్రామ గ్రామాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ గ్రామాలలో జాతీయ జెండా ఎగురవేశారు అందోల్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ పాండు. అందోల్ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మధుకర్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రవీందర్ మున్సిఫ్ కోర్టులో కోర్టు జడ్జి మహమ్మద్ అసదుల్లా షరీఫ్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు శివరాజ్, దాకూరి వెంకటేష్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, బిజెపి పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు మహేష్ కర్ పావని, జోగిపేట ముదిరాజ్ సంఘం కార్యాలయంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పట్లూరి శివశేఖర్, పోలీస్ స్టేషన్లో ఎస్సై పాండు, ఏరియా హాస్పిటల్ లో సూపరిండెంట్ డాక్టర్ సౌజన్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజేష్ కుమార్, ట్రాన్స్కో కార్యాలయంలో డి ఈ శ్రీనివాసు, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, అగ్రికల్చరల్ కార్యాలయంలో ఏడిఏ రమాదేవి, అయ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, అందోల్ జోగిపేట డబుల్ బెడ్ రూముల్లో మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, జోగిపేట డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్, చేనేత సహకార సంఘంలో సంఘం చైర్మన్ వర్కల అశోక్ జెండాలను ఎగుర వేసి, జాతీయ గీతాన్ని ఆలకించారు.

**నిజాంపేట్‌లో..** ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ నాగజ్యోతి, నాయకులు, రాధా కిషన్, ప్రజా ప్రతినిధులు స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జెండాను ఎగురవేశారు.

**సంగారెడ్డి టౌన్‌లో...** స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్‌లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టి జి ఐఐ సి కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ,జాతీయ జెండాను ఆవిష్కరించారు. తోపాజి అనంత కిషన్ , జార్జ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

**సంగారెడ్డిలో..** సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని టాక్సీ స్టాండ్ ఎదురుగా ఎస్ ఎస్ మొబైల్స్ వద్ద మొబైల్ షాప్ అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ బబ్బు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో











ఉపాధ్యక్షులు నరసింహారావు, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్, కోశాధికారి రాజేంద్రప్రసాద్, జాయింట్ సెక్రెటరీ మహమ్మద్ రహమత్ పాషా, అసోసియేషన్ సభ్యులు అజ్మత్, రామకృష్ణ,ఆఫీస్ ,యూనుస్, షాను సోహెల్, సమీ తోపాటు పట్టణానికి చెందిన మొబైల్ షాప్ ఓనర్స్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో** ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని మాజీర నగర్ లో ఉన్న నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయం ముందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. పట్టణ అధ్యక్షులు లకడారం మాణిక్ ప్రభు, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, కోశాధికారి శేఖర్, స్వాగత్ ప్రభు, సురేష్, నర్సింలు, అనిల్, అంజయ్య, రామ్ చందర్, చెన్నయ్య, మహేందర్, చేర్యాల ఆంజనేయులు, సుభాష్, రామ్ చందర్, సుదర్శన్, రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో**
సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సిపిఐ పార్టీ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పాండు జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎండి ముస్తఫా సాదిక్ అలీ ఏఐటీయూసీ మండల కార్యదర్శి శంకరప్ప సదాశివపేట మునిపల్లి మండల కార్యదర్శి అన్నుజ యాదవ్ గంగమ్మ బుజ్జమ్మా శివ లీలలీల, లక్ష్మి, పూలమ్మ ,బిపాషా ,సాదిక్ అలి, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**మానవపాడు, ఆగస్టు 15 (జనం సాక్షి) :** అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా అలంపూర్ శ్యాసనసభ్యులు విజయుడు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గజేందర్ రెడ్డి, అలంపూర్ యువజన బిఆర్ఎస్ నాయకులు ఆర్ కిషోర్, మాజీ వైస్ ఎంపీపీ దేవన్న, తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**చారకొండ, ఆగస్టు 15 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా జరుపుకున్నారు. మండల వ్యవసాయ కార్యాలయం వద్ద వ్యవసాయ అధికారి తనుజ రాజు, స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ శంషుద్దీన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ మంజు భార్గవి, సింగిల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్, తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ సునీత, ఎంపీడీవో కార్యాలయం వద్ద శంకర్ నాయక్, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు భగవాన్ రెడ్డి, జాతీయ జెండాలను ఎగురవేసి ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు దేశ భక్తి గీతాలకు నృత్యాలు చేసి, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామ ప్రజలను ఆకట్టుకున్నారు. హైదరాబాద్ కు చెందిన స్వచ్ఛంద సంస్థ కార్యకర్త శ్రీశైలం బీద విద్యార్థులకు స్కూల్ బ్యాగులు మరియు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాలరాం గౌడ్, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఎరుకలి గణేష్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ గోరేటి శివ, తాజా మాజీ ఎంపీటీసీ గ్యార లక్ష్మణ్, జెసిబి వెంకటయ్య, కుకుడాల శీను, పసుల వెంకటరెడ్డి, కేశమోని శంకరయ్య, గుండె శివ, సాయి, లక్ష్మణ్, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## చిట్టెం నర్సిరెడ్డికి బిఆర్ఎస్ ఘన నివాళి

**కృష్ణ, ఆగస్టు 15 (జనం సాక్షి):** మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి వర్ధంతి సందర్భంగా కృష్ణ మండలం గుడేబల్లూర్ శివారులో టై రోడ్‌లో ఆయన విగ్రహానికి పులమాల వేసిన కృష్ణ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఘనంగా నివాళులు అర్పించారు. 20 ఏళ్ల క్రితం మావోయిస్టుల మారణహోమంలో నర్సిరెడ్డి ప్రజా సేవలోనే ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగిద్దాం అని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు, పాల్గొన్నారు.



# సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రాలు



మెదక్ జిల్లాలో జిల్లా ఇన్చార్జి మంత్రి వెంకట స్వామి చేతుల మీదుగా ఉత్తమ అధికారులుగా ప్రశంసాపత్రాలు అందుకున్న వివిధ శాఖల అధికారులు.

**తూప్రాన్ డి.ఎస్.పి, ఎస్సైలకు సన్మానం**





**తూప్రాన్ ఆగస్టు 15 (జనం సాక్షి):** 79 వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మెదక్ పెరడు గ్రౌండ్ లో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తూప్రాన్ డిఎస్పి జె నరేందర్ గౌడ్‌కి, తూప్రాన్ ఎస్ఐ శివానందంకి మంత్రి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఆధ్వర్యంలో తూప్రాన్ క్రైమ్ టీం అయిన దుర్గేష్ జి రాజులను ప్రశంస పత్రము ఇచ్చి అభినందించారు.

**మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న సిఐ**



**న్యాల్ కల్, ఆగస్టు 15, (జనం సాక్షి) :** జహీరాబాద్ గ్రామీణ వలయాధికారి జక్కుల హనుమంతు ఆరోగ్యం మంత్రి డాక్టర్ దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి లోని కలెక్టరేట్ కార్యాలయంలో అందజేశారు. ఇటీవల న్యాల్ కల్ మండలం, రుక్మాపూర్ గ్రామంలో మిస్టరీగా మారిన రాణమ్మ హత్య కేసును త్వరితగతిన చేదించడం, రోడ్డు ప్రమాదాల నివారణ, చోరీల నియంత్రణ, శాంతి భద్రతలు, తదితర అంశాలపై మెరుగైన సేవలు అందించడం పట్ల ప్రశంసా పత్రాన్ని అందజేశారు. మంత్రి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా పోలీస్ ఉన్నతాధికారి పారితోష్ పంకజ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

**సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రం అందజేత**



**న్యాల్ కల్, ఆగస్టు 15, (జనం సాక్షి) :** జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారుల ఆదేశం మేరకు త్వరితగతిన మెరుగైన సేవలను అందించిన న్యాల్ కల్ మండల తహసిల్దార్ ప్రభులు ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు. భూ భారతి చట్టం, రెవిన్యూ గ్రామ సభలు, జిల్లా రెవెన్యూ అధికారులు ఆదేశించిన పలు కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేపట్టి ఎప్పటికప్పుడు జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు అందించడంలో మెరుగైన సేవలు అందించడం పట్ల ప్రశంసా పత్రాన్ని అందజేశారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్, రెవెన్యూ అధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మండలంలో భూ సమస్యల పరిష్కారానికి అధికంగా దృష్టి సారించిన ఉప తహసిల్దార్ రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావు, సాయిలు, భీమ్ సింగ్, తదితర రెవెన్యూ సిబ్బందిని స్థానిక తహసిల్దార్ ప్రభులు అభినందించారు.

**ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహం**




**సంగారెడ్డి, ఆగస్టు 15( జనం సాక్షి)** సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహం అందజేశారు. శుక్రవారం స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కెనరా బ్యాంక్ సౌజన్యంతో పాఠశాలలో చదువుతున్న 6 నుంచి 10వ తరగతి లోని 5 మంది విద్యార్థులకు రూ. 5 వెల చొప్పున కెనరా బ్యాంక్ అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడానికి కెనరా బ్యాంక్ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

**ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న చెన్నయ్య.**



**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 15(జనం సాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గా పని చేసే చెన్నయ్య ఉత్తమ అధికారిగా ఎంపిక కావడం పట్ల తనకు మరింత బాధ్యత పెంచిందని ఆయన తెలిపారు. శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఢిల్లీలో సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి విజయుడు అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ నర్సింగరావు సమక్షంలో జితేందర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**ఉత్తమమండలఇంచార్జ్ తహసిల్దార్ ఝాన్సీరాణి**

**మల్దకల్ ఆగస్టు 15(జనంసాక్షి) :** మండల తహసిల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తహసిల్దార్ గా బాధ్యతలు



చేపట్టిన ఝాన్సీరాణి ఉత్తమ అధికారిగా ఎంపిక కావడం పట్ల తనకు మరింత బాధ్యత పెంచిందని వారు తెలిపారు. శుక్రవారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఢిల్లీలో ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి,ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి , విజయుడు,జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్,ఎస్పీ శ్రీనివాసరావు సమక్షంలో జితేందర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం పట్ల తాసిల్దార్ సిబ్బంది ఎమ్మార్ఐ మధు,ఏఆర్ఐ మహేందర్, సీనియర్ అసిస్టెంట్ కరీం, హర్షం వ్యక్తం చేశారు.అందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

**తాసిల్దార్ రాజుకు ఉత్తమ సేవా పురస్కారం అవార్డు**

**శ్రీరంగాపూర్ ఆగస్టు 15 (జనం సాక్షి)**



శ్రీరంగాపూర్ మండల తాసిల్దార్ రాజుకు ఉత్తమ సేవా పురస్కారం అవార్డు మరియు ఎంపీవో రాజు ఉత్తమ సేవ పురస్కారం అవార్డు 79స్వతంత్ర దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రధాన పాత్ర పోషించినందుకు ఈ పురస్కారం వరించిందని శ్రీరంగాపూర్ మండలానికి తాసిల్దార్ రాజు మరియుఎం పి ఈ ఓ రాజు ఉత్తమ సేవా పురస్కార అవార్డు అందుకున్నం దుకు పలు ప్రముఖ రాజకీయ నాయకులు పుర ప్రముఖులు తదితరులు అభి భివందనాలు తెలియజేశారు.

**ఉత్తమ ఎస్సైగా నవీద్ మంత్రి చేతుల మీదుగా ప్రశంసా స్వీకారం**



**కృష్ణ, ఆగస్టు 15 (జనం సాక్షి):** ఉత్తమ ఎస్సైగా కృష్ణ ఎస్సై ఎస్ ఎమ్ నవీద్ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పురస్కారం అందుకున్నారు. విధి నిర్వహణ లో నిబద్ధత కల్గిన పోలీస్ ఆఫీసర్ గా గుర్తింపు పొందిన కృష్ణా ఎస్సై నవీద్, ఉత్తమ మహిళా కానిస్టేబుల్ గా ఆకాంక్ష, మంత్రి వాకిటి శ్రీహరి,ఎస్పీ యోగేష్ గౌతం చేతులమీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు.

**విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేసిన మంత్రి**

**కృష్ణ, ఆగస్టు 15 (జనం సాక్షి):** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు , కళాశాలల్లో చదివి మంచి ఫలితాలు సాధిం చిన విద్యా ర్థులు, విద్యార్థినులకు ప్రోత్సాహకంగా శు క్రవారం. 10వేల నగదు బహుమతినీ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ సిక్తా సిక్తా పట్నా యక్, ఎమ్మెల్యే పర్ణికరెడ్డి , జిల్లా విద్యాశాఖ అధికారులు ద్వారా అందజేశారు. కృష్ణ మండలంలోని హిందుపూర్ గ్రామ శివారులో ఉన్న కస్తూర్బా (కేజీబీవీ), పాఠశాలకు చెందిన ఎస్.ఎస్.సి. విద్యార్థిని సి.రేఖ జిల్లా



ప్రథమ స్థానం సాధించి, రూ. 10,000 నగదు బహుమతి , సర్టిఫికేట్ ఆఫ్ అప్రిషియేషన్ స్వీకరించారు.

**ఉత్తమ సేవ ప్రశంసపత్రం అందుకున్న ఏఈఓ భరత్ సింహా**

**మానవపాడు, ఆగస్టు 15 (జనం సాక్షి)** స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ విధుల పట్ల పని తీరును చూసి కేటీ దొడ్డి మండలం చిన్న చింతకుంట క్లస్టర్ ఏఈఓ. ఎండి భరత్ సింహా కి, జిల్లా కలెక్టర్ సంతోష్, ఢిల్లీలో అధికార ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి,గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు చేతుల మీదుగా తెలంగాణ ప్రభుత్వం




జారీ చేసిన ప్రశంస పత్రం ను అందజేశారు.

**ఉత్తమ విద్యార్థులకు నగదు బహుమతుల ప్రధానం**

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 15 (జనం సాక్షి)** 79వ గణతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల పరిధిలోని రామాపురం గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 2024-25 సంవత్సరం పదవ తరగతి లో అత్యధిక మార్కులు వచ్చిన మొదటి ముగ్గురి ఉత్తమ విద్యార్థులకు 2005-06 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు నగదు బహుమతి తో సన్మానించడం జరిగిందనీ వారు తెలిపారు. ప్రతి సంవత్సరము ఇలానే కొనసాగిస్తామని విద్యార్థులు కష్టపడి, ఇష్టంతో, పోటీపడి చదవాలని ఉత్తమ ఫలితాలను తీసుకొస్తే గ్రామానికి మంచి పేరు వస్తుందని ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అన్నారు.

**6 నుండి 10 వరకు వారికి సంబంధించిన మెటీరియల్ పంపిణి**

రామాపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ ఎన్.వెంకట్ రాములు కుమారుడు ఎన్. కిరణ్ కుమార్ గణతంత్ర దినోత్సవ సందర్భంగా 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు సంబంధించిన మెటీరియల్ ను పంపిణీ చేసినట్టు కిరణ్ కుమార్ తెలిపారు. వారికి ఈ సందర్భంగా ప్రధానోపాధ్య యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



# అప్పాయిపల్లిలో ఇందిరమ్మ ఇంటి తొలి గృహప్రవేశం

**హాజరైన ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

**దంపతులకు నూతన వస్త్రాలు అందించి అభినందించిన ఎమ్మెల్యే**

**ఇందిరమ్మ రాజ్యంలో నెరవేరిన సొంత ఇంటి కల**

**ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు**

**ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదల సొంతింటి కల నెరవేరింది**



**వనపర్తి బ్యూరో ఆగస్టు 15 (జనంసాక్షి)**
ఎన్నో ఏళ్లుగా సొంతింటి నిర్మాణం కోసం కళ్ళు గన్న కుటుంబాలు నేడు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలతో వారి సొంతింటి కలలను నెరవేర్చుకుంటున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మేఘా రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.వనపర్తి నియోజకవర్గం వనపర్తి మండలం అప్పాయిపల్లి గ్రామానికి చెందిన తెలుగు లక్ష్మీ, శ్రీను దంపతులు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గృహ నిర్మాణం చేసుకున్న కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందించి అభినందించారు. లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే తుడిమేగారెడ్డికి ఆనందంతో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలంలో ఇల్లు లేని నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు,అనుభవించారని,నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయల ఖర్చుతో సొంతింటి కల సహకారం చేస్తుందని తెలిపారు.వనపర్తి నియోజకవర్గ మొత్తంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం అవుతున్నాయని మరో 2000 ఇండ్లను అదనంగా మంజూరు చేయించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయిస్తామన్నారు.ఈ మూడేళ్ల కాలంలో నియోజకవర్గంలో పూరిగుడిసె, రేకుల ఇల్లు, పాత మట్టి మిద్దెలు లాంటివి లేకుండా అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి ఇంటి ఇబ్బందులు తొలగించి సొంత ఇంటి కల నెరవేరుస్తామన్నారు. ఎమ్మెల్యే మెగా రెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ఉమ్మడి జిల్లా డిసిసిబి మాజీ ఉపాధ్యక్షులు డి శంకరరావు ,మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, ఎంపీడీవో రవిబాబు, పంచాయతీ సెక్రెటరీ నర్మదా లను ఎమ్మెల్యే సన్మానించారు. గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఆనందరావు కాంగ్రెస్ నాయకులు భరద్వాజ్ బాలరాజు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# జయరామాయణం పుస్తకావిష్కరణం

**చుక్కాయిపల్లిల శ్రీదేవి**



**శ్రీరంగాపూర్ ఆగస్టు 15 (జనం సాక్షి) :** విశ్రాంత తెలుగు ఉపన్యాసకురాలు, పాలమూరు నివాసి అయిన కవయిత్రి చుక్కాయ పల్లి జయలక్ష్మమ్మ రచించిన "జయ రామాయణం" పుస్తకా విష్కరణ అంగరంగ వైభవంగా జరిగింది. జయలక్ష్మమ్మశ్రీ రంగాపురం వాస్తవ్య లైన చుక్కాయపల్లి శ్రీనివాసాచార్యులు ,సీతమ్మ గార్లజ్యేష్ఠ పుత్రిక రచయిత్రి జననం, విద్యాభ్యాసం శ్రీ రంగాపురం లోనే జరిగాయి.మనసుకు వయసుతో నిమిత్తం లేదని నిరూపిస్తూ జయలక్ష్మమ్మగారు తన 73 సంవత్సరాల వయసులో శ్రీ వాల్మీకి విరచిత రిమాయణాన్ని 1760 తేటగీతి పద్యాల్లో అనువదించారు. ఈ జయ రామాయణం కావ్యమే గాక సుదీర్ఘ శతకంప్రతి పద్యానికి చివర రామ!రఘురామ! జానకీ రామరామ!అనే మకుటంతో భాసిల్లుతున్నది. ఈ మహాకావ్యం పుస్తకావిష్కరణం తెలంగాణాలో రంగనాయకస్వామి వెలసిన ప్రసిద్ధపుణ్యక్షేత్రం శ్రీరంగాపురం ఆలయంలో జరిగింది. శ్రీమతి ప్రసన్న లక్ష్మి అధ్యక్షత వహించగా,అవధానిని శ్రీమతి చుక్కాయపల్లి శ్రీదేవి పుస్తకావిష్కరణ చేశారు.ఈకార్యక్రమంలో వంగీపురం ప్రవీణ్ కుమార్ ,శ్రీవిద్య,గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ కమీషనర్ జి.హెచ్.ఎం.సి వి.ప్రశాంతి,రవిప్రకాష్, వి.ప్రసన్నలక్ష్మిలతో నూతన వధూవరులు కొడిచర్ల మాధవన్,దీక్షితలు పాల్గొన్నారు.

## బిబి నగర్ తాండ మట్టి రోడ్డుతో రాకపోకలకు ఇబ్బంది

**రాజాపూర్, ఆగస్టు 15 (జనంసాక్షి) :** మండల పరిధిలోని బీబీనగర్ గ్రామపంచాయతీకి మట్టి రోడ్డు ఉండటంతో వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, తాండాకు చుట్టు ప్రక్కల ఉన్న చంద్రనాయక్ తండా, సేవ్య నాయక్ తండా, లోక్య నాయక్ తండా ల ప్రజలు చాలా ఇబ్బంది పడతావున్నారని, గుంతల కారణంగా వాహనాలు వెళ్ళాలంటే ఇబ్బందిగా ఉందని, బీటీ రోడ్డు మంజూరు చేసి తాండ వాసులకు శాశ్వత పరిష్కారం చూపాలి అని నవ బంజారా సేన సభ్యులు మోహన్ నాయక్, రవీ నాయక్, ఠాగూర్ నాయక్,రాంలాల్ నాయక్, పాండు నాయక్, కుమార్ నాయక్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిని కోరుతున్నారు.



## ఘనంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రారంభం



**నాగర్ కర్నూల్ ఆర్సీ, ఆగస్టు 15 (జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ మండలం పెద్దముద్దునూరు గ్రామంలో పాఠశాల బిల్డింగ్ దాత అయిన చిట్టినేని శ్రీనివాస్ రావు కి ప్రతేక ధన్యవాదాలు తెలుపుతూ నూతనంగా నిర్మించిన జిల్లా పరిషత్ పాఠశాలను ఘనంగా ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, త్రిదండి చిన్న జీయర్ స్వామి వారీతో, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవితో కలిసి ప్రారంభిం చారు. చిన్న జీయర్ స్వామిజి పాఠశాల ప్రారంభించిన అనంతరం ఆశీర్వ చనాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరై పాఠశాల ప్రారంభాన్ని ఆనందంగా జరుపుకున్నారు. విద్యా రంగం అభివృద్ధి పట్ల తమ కట్టుబాటును మరోసారి చాటుతూ, ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల మెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తున్నామని అనంతరం ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి కూచుకుళ్ళ ఫౌండేషన్ ద్వారా పాఠశాలలకు గ్రీన్ బోర్డులు పంపిణీ చేస్తా అని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మాజీ కౌన్సిలర్స్, మండల అధ్యక్షులు, నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతి అందజేత





**వీపనగండ్ల, ఆగస్టు 16 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల, సంగినేనిపల్లి గ్రామాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంగినేనిపల్లి జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 2024- 25 విద్యా సంవత్సరానికి 10 వ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు, ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఇంద్రకంటి వెంకటేష్ నగదు బహుమతి అందించారు. కల్వరాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు.2024-25 విద్యా సంవత్స రంలో పదవ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులు రిషితకు పదివేలు, ద్వితీయ స్థానం సాధించిన అభినవరెడ్డికి 5000/- రూపాయలు శాస్త్రవేత్త అయిన టి విజయ్ కుమార్ రెడ్డి నగదు అందించారు. పి రాజశేఖర్ ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తిరుపతమ్మ, ఉపాధ్యాయులు జితేందర్ గౌడ్, వివిధ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## పాల్వాయిలో విద్యార్థులకు బహుమతులను అందజేత




**మల్దకల్ ఆగస్టు 15 (జనంసాక్షి) :** మండల పరిధిలోని పాల్వాయిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ ర్యాలీలో విద్యార్థులు జాతీయ నాయకులు, భారతమాత వేశధారణతో ఆకట్టుకు న్నారు. ఉదయం ప్రధానోపాధ్యాయులు ఆముదాల నరసింహాస్వామి జాతీయ పతాకం ఎగురవేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నరసింహస్వామి విద్యార్థులు,గ్రామస్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఎందరో మహానుభావుల ప్రాణత్యాగం స్వాతంత్ర్య ఉద్యమ నాయకుల కృషి వలన మనదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించింది. పదవ తరగతి ఫలితాలలో పాఠశాల ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలు పొందిన పావని,మన్సూర,శిరీషలకు దాతలు నాయికి నాగేశ్వర్ రావు రూ.10,000, మునిస్వామి రూ.3000, చంద్రాములు రూ.1116, నవీన్ రూ.1032లు క్యాష్ ప్రైజ్ మనీ అందజేశారు. క్విజ్, ఉపన్యాస ,పాటలు, చిత్రలేఖన పోటీల విజేతలకు బహుమతి ప్రధానం గ్రామ పెద్దల అందజేశారు.

## చిట్టెం నర్సిరెడ్డి,వెంకటేశ్వర రెడ్డికికి మంత్రి ఘన నివాళి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** మాజీ ఎమ్మెల్యేచిట్టెం నర్సిరెడ్డి,చిట్టెం వెంకటేశ్వర రెడ్డికి వర్ధంతి సందర్భంగా వారి విగ్రహాలకు పుల మాల వేసి రాష్ట్ర మత్స్య,పాడి పరిశ్రమ, క్రీడలు యువజన శాఖా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు.20 ఏళ్ల క్రితం మావోయిస్టుల మారణహెూమంలో నర్సిరెడ్డి,వెంకటేశ్వర రెడ్డి ప్రజా సేవలోనే ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగిద్దాం అని కోరారు. ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి,డిసిసి మాజీ అధ్యక్షుడు కె.శివకుమార్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.సదాశివ రెడ్డి, మాజీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్ నాయకులు పాల్గొన్నారు.





## వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు

**నారాయణఖేడ్: ఆగస్టు 15 (జనం సాక్షి) :** నారాయణఖేడ్ పట్టణ శివారులోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రత కార్యక్రమం శ్రావణమాసం నాలుగో శుక్రవారం సందర్భంగా పద్మశాలి మహిళా విభాగం తరపున వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయమే శ్రీ భక్త మార్కండేయ చంద్రమౌళీశ్వరుడికి మహాభిషేకం, మహా హారతి, సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమం పురోహితులు వెంకటేశం పంతులు ఆధ్వర్యంలో నిర్వహించగా మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా పూజా కార్యక్రమాల అనంతరం పద్మశాలి మహిళా విభాగం నుండి భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.

## చేర్యాలలో ఘనంగా బండ్ల బోనాలు



**చేర్యాల (జనంసాక్షి) ఆగష్టు 15 :** చేర్యాల పట్టణంలో సంప్రదాయంగా వస్తున్న ఆచారాన్ని అనుసరించి ప్రతి శ్రావణమాసంలో నిర్వహించే మహంకాళి, పోచమ్మ బండ్ల బోనాల జాతర మహోత్సవాన్ని విజయవంతంగా శుక్రవారం జరిపారు. ఈ జాతరలో పూర్వ కాలంలో పెద్దలు ఎడ్లబండ్లు కట్టి ఊరేగించే పద్ధతినే ఇప్పటి తరం వారు అనుసరించడం చెప్పుకోదగ్గ విషయం. ఈ కార్యక్రమం గ్రామ పెద్దలు, రైతులు,కులసంఘాల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగాయి.



## బ్రిటిష్ విధానాలను ఎదురించి ..

**పాపన్నపేట, ఆగస్టు 15 (జనంసాక్షి) :** మండల కేంద్రం పాపన్నపేటకు చెందిన శెట్టి అడివప్ప దేశభక్తి భావంతో నిజాం రజాకర్లకు,బ్రిటిష్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటంలో ఆనాడు పాల్గొన్నారు. ఆయనను కలబురగి జైలులో,ఇతర జైళ్లలో బంధించారు. ఇందిరా గాంధీ ప్రభుత్వంలో తామ్రపత్రం,పింఛను అందించింది. 80 ఏళ్ల వయస్సులో 1993 లో ఆయన దివంగతులయ్యారు. కాగా అడివప్పతో పాటు మనవడు శెట్టి బసంతప్ప, మనవరాలు శెట్టి ఉషారాణి పాపన్నపేటకు సర్పంచ్‌గా సేవలందించారు.

## బైక్ చోరీకి పాల్పడ్డ నిందితుడి అరెస్ట్

**- నిందితుడు బీహార్ కు చెందిన లక్ష్మన్ ను జైలుకు తరలింపు**

**న్యాల్ కల్, ఆగస్టు 15, (జనం సాక్షి) :** కర్ణాటక రాష్ట్రం, బీదర్ పట్టణంలోని ఓ పరిశ్రమలో పనిచేస్తున్న వ్యక్తి.. పరిశ్రమ ద్వారా వచ్చే కూలి డబ్బు సరిపోవడం లేదని ఏకంగా చోరీకి పాల్పడ్డ నిందితున్ని అరెస్టు చేసి జైలుకు తరలించినట్లు హద్దునూర్ ఎస్సై సుజిత్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఓ ప్రకటనలో.. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. జూలై 25న మధ్యాహ్నం న్యాల్ కల్ మండలం, గంగ్వార్ గ్రామానికి చెందిన నడిమి దొడ్డి అశోక్ తన ద్విచక్ర వాహనాన్ని మెటల్ కుంట రోడ్డు పక్కన నిలిచి వ్యవసాయం పొలంలోకి వెళ్లగా.. అదే రోజు బీదర్ లోని ఓ పరిశ్రమలో పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన లక్ష్మణ్ (35) ద్విచక్ర వాహనాన్ని చోరీకి పాల్పడి పరారయ్యాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సై సుజిత్ కేసు నమోదు చేశారు. వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టిన పోలీసులు చోరీకి పాల్పడ్డ నిందితున్ని అదుపులో తీసుకొని విచారణ చేపట్టగా తనే చోరీకి పాల్పడినట్లు విచారణలో తేలింది. పరిశ్రమ ద్వారా వచ్చిన కూలి డబ్బు సరిపోక పోవడం కారణంగానే దొంగతనానికి పాల్పడినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. ఈ మేరకు నిందితుడు లక్ష్మన్ ను అరెస్టు చేసి జైలుకు తరలించారు.




## వరద పరిశీలన.. సిబ్బందికి ఆదేశాలు

**- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**పాపన్నపేట, ఆగస్టు 15 (జనంసాక్షి):** భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయ పరిసర ప్రాంతాలు,వనదుర్గా ప్రాజెక్ట్ ను సంబంధిత అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. సింగూర్ ప్రాజెక్ట్ నుండి నీటిని వదలడంతో వరద ప్రవాహ ంతో అమ్మవారి ఆలయం ముందు నుండి ప్రవహించడంతో గర్భగుడి మూసి వేయడం జరిగిందన్నారు. ప్రజలను అటువైపు వెళ్ళనీయకూడదని, భద్రతపై దృష్టి సారించాలని పోలీస్ యంత్రాంగానికి, ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బందికి సూచించారు. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలకు ఏర్పాట్లు

**చిన్న శంకరంపేట ఆగస్టు 15 ( జనం సాక్షి)**

చిన్న శంకరం పేటలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు ఏర్పాట్లు మొదలైనట్లు శ్రీ గోకులం సామాజిక సేవా సంస్థ మెదక్ జిల్లా అధ్యక్షులు పూలపల్లి యాదగిరి యాదవ్ తెలిపారు శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఉదయం 9 గంటలకు ధ్వజారోహణం 9:30 నుంచి గణేష్ మందిరం నుంచి గోమాత సంకీర్తన ర్యాలీ 10:30 కి గోపూజ స్వామి వారి అభిషేకం అష్టోత్తర నామావళితో పూజలు ఉంటాయి 1:30కి అన్నదాన కార్యక్రమం అనంతరం 5:00 గంటలకు ఉట్టి కార్యక్రమం జరుపబడును.

## హత్య సంఘటనలో ఇద్దరు అరెస్టు




**తూప్రాన్ ఆగస్టు 15( జనం సాక్షి):** అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నాడని ఉద్దేశంతో ప్రియుడు తో కలిసి కొడుకును చంపిన సంఘటనలు ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు. మృతుడి తల్లి రహేనా ఎక్కడ మిస్సింగ్ ఫిర్యాదుతో దర్యాప్తుకు ఆదారాలు లభించలేదు నేరస్తులయిన మహమ్మద్ రహేన మరియు కందల బిక్షపతి లను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు చెప్పారు. ఎటువంటి ఆదారాలు లేకపోయినా మృతుడిని మరియు నేరస్తులను గుర్తించి కేసును చేదించినందుకు గాను తూప్రాన్ సీఐ. రంగ క్రిష్ణ, తూప్రాన్ ఎస్సై, శివానందం పోలీస్ స్టేషన్ సిబ్బందిని డి.ఎస్.పి నరేందర్ అభినందిం చారు. మండల బిక్షపతి వద్ద నుండి బైకు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.



## విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ

**- చక్రపాణిని అభినందించిన పాఠశాల ఉపాధ్యాయులు**

**రేగోడ్, ఆగస్టు 15 (జనంసాక్షి) :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు రేగోడు మండలవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రేగోడు మండల యువ నాయకులు చెన్నయ గారి చక్రపాణి ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల కోరిక మేరకు, మండలంలోని 5 గ్రామాల ఎంపీపీఎస్ మర్పల్లి, చౌదర్పల్లి, జగిర్యాల, పోచారం, తిమ్మాపూర్ పాఠశాలల విద్యార్థులకు టై, బెల్ట్ లు బహుకరించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా చెన్నయ్య గారి చక్రపాణి మర్పల్లి పాఠశాలకు ముఖ్య అతిధిగా హాజరై, విద్యార్థులకు టై, బెల్ట్ లు పంపిణి చేసారు. చక్రపాణి మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి సేవ చేసే అవకాశం రావడం ఎంతో సంతోషంగా ఉందని, భవిష్యత్తులో ఇలా సేవ చేసే అవకాశం ఎప్పుడు వచ్చినా తాను ముందు వరుసలో ఉంటానని ఎవరికి ఇలాంటి ఆపద వచ్చిన తనవంతుగా సహాయ సహకారాలు అంది స్తానని తెలిపారు. సహాయానికి పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు చక్రపాణిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి పాఠశాల ఉపాధ్యాయులు సుప్రియ, అదిత్య, మాజీ సర్పంచ్ భూమ్ రెడ్డి, బోయిని అంజయ్య, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సీ ఉత్తీర్ణత విద్యార్థులకు బహుమతుల ప్రధానం

**- ఉపాధ్యాయులు ధర్మన్న సేవలు మరువలేనివి**

**- చేర్యాల విద్యాశాఖ అధికారి రచ్చ కిష్టయ్య**

**చేర్యాల ఆగస్టు 15 (జనంసాక్షి):** ఉపాధ్యాయులు పర్పాటకం ధర్మారెడ్డి సేవలు మరువలేనివని వారి స్ఫూర్తితో రాబోయే రోజుల్లో మరింత ముందుకు సాగుతామని చేర్యాల మండల విద్యాశాఖ అధికారి రచ్చ కిష్టయ్య అన్నారు. అమరుడు ఉపాధ్యాయుడు ధర్మారెడ్డి జ్ఞాపకార్థం వారి సోదరుడు చంద్రారెడ్డి సహకారంతో భవిష్యత్తులో ప్రతి సంవత్సరం జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలల మండల స్థాయి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. అందులో భాగంగానే 2025 సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చేర్యాల మండలంలోని అకునూర్ గ్రామానికి చెందిన నిమ్మ చందన 555 మార్కులు



సాధించగా మొదటి కింద రూ.5000 నగదు, రెండవ బహుమతిగా దానం పల్లి గ్రామానికి చెందిన సకినాల పవన్ కుమార్, అర్జున్ పట్ల కు చెందిన కెమ్మసారం సంధ్యారాణి 539 మార్కుల చొప్పున సాధించగా వీరికి 2500 చొప్పున నగదు బహుమతిగా ప్రధానం చేశారు. వారి సోదరుడు చంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఇదే విధంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందిస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు సరిత, సామాజిక సేవకులు కత్తుల భాస్కర్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల అందజేత

**చిన్న శంకరంపేట ఆగస్టు 15 (జనం సాక్షి)**

మండలంలోని మల్లుపల్లి గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్వి మండల అధ్యక్షులు ఇమ్మడి నరేష్ మల్లుపల్లి ప్రాథమిక పాఠశాల తరుపున మోడల్ స్కూల్ లో ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరచి మండల స్థాయిలో టాప్ 10లో ర్యాంక్ సాధించిన ఇద్దరు విద్యార్థులకు చిటుకుల నితిన్, ధ్యానబోయిన వర్షకి నగదు బహుమతిని, అలాగే పాఠశాల విద్యార్థుల నోటుపుస్తకాలను అందజేసారు. నరేష్ మాట్లాడుతూ ఇలాగే ప్రతి విద్యార్థి కూడా కష్టపడి శ్రద్ధతో చదివి ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థాయి కి ఎదిగి తల్లితండ్రులకు,పాఠశాలకు, గ్రామానికి పేరు ప్రాఖ్యతలు తీసుకు రావాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయుల హనుమంతు, ఉపాధ్యాయురాలు మాధవి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.





# మైల్ స్టోన్ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం విజయవంతం

**- ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి**





**నాగర్ కర్నూల్ ఆర్సీ, ఆగస్టు 15 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ మైల్ స్టోన్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అలాగే విజయవంతంగా 7వ సంవత్సరం స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మైల్ స్టోన్ యూత్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. తదనంతరం విజయవంతంగా ఏడవ సంవత్సరం ఏర్పాటు చేసినటువంటి స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి హాజరై మైల్ స్టోన్ యువకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మైల్ స్టోన్ యూత్ సభ్యులు మరియు కాలనీవాసులు, నాగర్ కర్నూల్ యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంపై యూత్ సభ్యులు మాట్లాడుతూ, రక్తదాన శిబిరంలో 105 యూనిట్ల రక్తాన్ని పాలమూరు రక్త నిధి వారి ఆధ్వర్యంలో సేకరించడం జరిగినదని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన టువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే



**మిడ్జిల్ ఆగస్టు 15 (జనం సాక్షి)**
మండలంలోని వెలుగోమ్ముల గ్రామానికి చెందిన గడ్డం శేఖర్ (28) అనారోగ్య కారణంగా మహబూబ్ నగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అంత్యక్రియల కోసం రూ 5000 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు స్థానిక నాయకుల ద్వారా అందించారు. నాయకులు రవీందర్ రెడ్డి, వీరాజీ,సత్యనారాయణ, శ్రీధర్ రావు, వెంకటయ్య, రవి, జంగయ్య, కృష్ణయ్య, మన్యం ఉన్నారు.

## భారీ వర్షానికి నీట మునిగిన వరి పంట

**కృష్ణ, ఆగస్టు 15 (జనం సాక్షి):**



గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని కున్సీ గ్రామానికి చెందిన జుట్ల నాగప్ప తండ్రి దేవేంద్రప్ప అనే రైతు నాలుగెకరాల వరి పొలం నీట మునిగిపోయింది, అని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ సంగంబండ రిజర్వాయర్ నుంచి వచ్చిన కెనాల్ తెగిపోయి నీరు మొత్తం నా పొలంలోకి వచ్చినా వరి పంట నాశనమైపోయిం దని అన్నారు. మండల అధికారులు స్పందించి నీట మునిగిన పంట పొలాన్ని పరిశీలించి ప్రభుత్వం నుండి నష్టపరిహారాన్ని ఇప్పించాలని కోరారు.



## మండల టాపర్ టాపర్ అఖిలకు సన్మానం

**మల్దకల్ ఆగస్టు 15 (జనంసాక్షి)**
మండల పరిధిలోనిమద్దెలబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శు క్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి 2025 ఫలితాలలో జడ్పీహెచ్ఎస్ మద్దెలబండ పాఠశాల నుండి మల్దకల్ మండల టాపర్‌గా నిలిచిన బి అఖిలకు గ్రామ పెద్దలు మేకల సాయిబాబా,మాజీ సర్పంచ్ కొత్తింటి నారాయణ 20,000 రూపాయల ప్రోత్సాహకం అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేణుక, పంచాయతీ సెక్రెటరీ నాయక్, ఉపాధ్యాయులు గోవిందు, రమేష్,మునేప్ప గ్రామ పెద్దలు,యువకులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ క్షీర లింగేశ్వర పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

**కృష్ణ, ఆగస్టు 15 (జనం సాక్షి):**



కృష్ణాష్టమి పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ క్షీర లింగేశ్వర ప్రాథమికోన్నత ప్రైవేట్ పాఠశాలలో కృష్ణా ష్టమి వేడుకలను శు క్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థు లు, కృష్ణ,గోపిక వేషధారణలో సందడి చేశారు. అనంతరం విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్రమానికి పోటీపడి రాఖీ కట్టించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీకాంత్ చారి,ఉపాధ్యాయులు జీవన్, విజయలక్ష్మి,కళావతి,స్వాతి, షాహిన్ బేగం, సుచిత్ర,ఊర్మిళ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతన ప్రాథమిక పాఠశాల ప్రారంభం



**గద్వాల నడిగడ్డ ,ఆగస్టు 15(జనం సాక్షి) :** గద్వాల జిల్లా కేంద్రంలోని దౌదర్పల్లి 7వ వార్డు పిల్లిగుండ్ల కాలనీలో ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్, గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కలసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు, మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, జిల్లా సెక్టోరియల్ అధికారి హంపయ్య, పాఠశాలకు కేటాయి ంచిన ఉపాధ్యాయులు,మండల విద్యాధికారి కార్యాలయ సిబ్బంది, పిల్లిగుండ్ల కాలనీ వాసులు బైరెడ్డి మధుసూదన్ రెడ్డి,నరేష్ గౌడ్, ప్రసాద ఆచారి, ఉప్పరి రాజు,గొల్ల మద్దిలేటి, బి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## లోక కళ్యాణం కోసం 3వ మహా పాదయాత్ర

**- వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు**



**సంగారెడ్డి, ఆగస్టు 15 (జనం సాక్షి)**
లోక కళ్యాణం కోసం మూడో మహా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు పేర్కొన్నారు. శుక్రవారం సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ.. శ్రావణ మాసం పురస్కరించుకొని లోక కళ్యాణం కోసం తాలూకా వీరశైవ లింగా సమాజం జహీరాబాద్,రాచణ్ణ స్వామి భక్త బృంధం అద్వర్యంలో ఈనెల 17 ఆదివారం శ్రీ రాచణ్ణ స్వామి మఠం, మెయిన్ రోడ్ జహీరాబాద్ నుండి, శ్రీ రాచణ్ణ స్వామి దేవస్థానం - బడంపేట వరకు ఉదయం 7 గంటల నుంచి మహా పాదయాత్ర కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ రాచన్న స్వామి కృపకు పాత్రులు కావాలని ఇప్ప పల్లి నర్సింలు కోరారు.

## పురుగు మందు సేవించి..



**పాపన్నపేట, ఆగస్టు 15 (జనంసాక్షి):**
మనస్తాపం చెంది ఓ మహిళ పురుగు మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన అమ్రియా తండాలో వెలుగు చూసింది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అమ్రియా తండాకు చెందిన లునావత్ లక్ష్మీ (40) భర్త గోపాల్ తో కలిసి కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు.గత కొన్ని రోజులుగా సంసార విషయంలో భార్యాభర్తల మధ్య చిన్నపాటి గొడవలు చోటు చేసుకుంటున్నాయి. ఈక్రమంలో మనస్తాపం చెందిన లక్ష్మి గురువారం ఉదయం ఇంటి వద్ద పురుగు మందు సేవించింది. దీంతో కుటుంబీకులు వెంటనే గమనించి చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది.మృతురాలి తండ్రి లాల్ సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

## క్రీడలలో విద్యార్థులు రాణించాలి

**- మాజీ సర్పంచ్ సంజీవ్**



**తూప్రాన్ నగర్ 15( జనం సాక్షి) :** విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి అని అన్ని రకాలుగా గ్రామ అభివృద్ధి తోడ్పాటు చేస్తామని గ్రామ పెద్దలు పాఠశాల విద్యార్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.వివరాల ప్రకారం మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో విద్యార్థులకు మాజీ సర్పంచి సంజీవ్ రెడ్డి క్రీడల కోసం 50, వేల నాగతు ఇవ్వగా తాజా మాజీ సర్పంచ్ ప్రభావతి పెంటన్న ప్రథమ తృతీయ స్థానంలో ఉన్న విద్యార్థులకు నగదు బహుమానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని రకాలుగా అండగా ఉంటాం అని అన్నారు.ఉన్నత చదువుల కోసం మా తోడ్పాటు ఉంటుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి,ఎలక్షన్ రెడ్డి నర్సింలు తదితరులు పాల్గొన్నారు..

## ఒకే రోజు 10 సెంటీమీటర్లు దంచిన వాన

**శివ్వంపేట ఆగస్ట్ 15 జనంసాక్షి :**



గత వారం రోజులుగా ఒక్కొక్కసారి ముసురుగా కొన్నిసార్లు ఏకధాటిగా దంచి కొడుతున్న వర్షాలకు అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి సరైన వర్షాలు లేక ఈ ఏడాది సరైన వర్షాలు కురుస్తాయో లేదో అన్న అయోమయంలో ఉన్న అన్నదాతలకు ఈనెల 7 రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆగస్టు 8న 63.4 ఎంఎం, ఈ నెల9 న 62.8 ఎంఎం, ఈ నెల 13 న 10.6 ఎంఎం, అలాగే ఈ నెల 14న ఉదయం 6 గంటల నుంచి 15న ఉదయం ఆరు గంటల వరకు 104.04 ఎం ఎం వర్షపాతం నమోదు అనగా 10 సెంటీమీటర్ల 4 మిల్లి మీటర్ల వర్షం కురిసిందని తాసిల్దార్ కమలాద్రి, ఉప తాసిల్దార్ షఫీయోదిన్ లు తెలిపారు.